

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న విజయారెడ్డి

ఉచిత విద్యుత్ కాంగ్రెస్‌తోనే సాధ్యం

● పి. విజయారెడ్డి

బంజారాహిల్స్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఇచ్చిన హామీ ప్రకారం పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ ఖైరతాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి పి. విజయారెడ్డి అన్నారు. మంగళవారం ఫిలింనగర్‌లో పార్టీ కార్యాలయం వద్ద పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం విజయవంతంగా అమలవుతోందన్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పి. మోహన్‌యాదవ్, శ్యామ్, ధన్‌రాజ్ రాథోడ్, బల్లు రాథోడ్, ప్రియాంక, మహేందర్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న చేనేత హస్తకళా ప్రదర్శన



వస్త్రాలను పరిశీలిస్తున్న సందర్శకులు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ సత్యసాయి నిగమాగమంలో నేషనల్ సిల్క్ ఎక్స్‌పో పేరిట ఏర్పాటు చేసిన వస్త్ర ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంటోంది. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, లక్నోచికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దేశ వ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేత కారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో పెట్టి వినియోగదారులకు అందుబాటులో ఉంచారు. ప్రదర్శన మార్చి 3 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి
పోటీ చేసే అవకాశం కల్పించండి : చంద్రశేఖర్‌రెడ్డి

పంజాగుట్ట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించాలని కూకట్‌పల్లి నియోజకవర్గం, ఖైతలాపూర్ ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకుడు డాకారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. 40 సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు. మల్కాజిగిరి ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు చేశానని చెప్పారు.

సెలబ్రిటీ క్రికెట్ లీగ్‌కు కట్టుదిట్టమైన భద్రత

● రాచకొండ సీపీ తరుణ్ జోషి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): రాజీవ్‌గాంధీ ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మార్చి 1 నుంచి మూడు రోజులపాటు జరగనున్న సెలబ్రిటీ క్రికెట్ లీగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ సీపీ తరుణ్ జోషి తెలిపారు. ఫిబ్రవరి 17న ప్రారంభమైన పదో ఎడిషన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2024 పోటీలో భాగంగా మార్చి 1 నుంచి 3 వరకు టి-20 మ్యాచ్‌లు జరుగుతాయని పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీపీ మాట్లాడుతూ.. ప్రేక్షకులకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వివిధ భాషల సినీతారలు పాల్గొనే క్రికెట్ మ్యాచ్‌లకు భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుందని, అప్రమత్తంగా ఉండాలన్నారు. టికెట్ల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని, క్రికెట్ లీగ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కూల్‌డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, భద్రతను పర్యవేక్షించాలన్నారు. పార్కింగ్ ఏర్పాట్ల విషయంలో గందరగోళం లేకుండా చూడాలన్నారు. సమావేశంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ, డీసీపీ(ఎస్‌బీ)కరుణాకర్, డీసీపీ(క్రైమ్స్) అరవింద్‌బాబు, ఎస్‌బీ ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, మల్కాజిగిరి ఏసీపీ పురుషోత్తంరెడ్డి, కుషాయిగూడ ఏసీపీ నరేష్‌రెడ్డి, ఏసీపీ నరేందర్‌గౌడ్, సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణువర్ధన్ ఇందూరి, అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పితృవియోగం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని

అమీర్‌పేట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గోదాస్ కిరణ్ తండ్రి గోదాస్ యాదగిరి(74) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందాడు. అనారోగ్యానికి గురవడంతో మూడు నెలల నుంచి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో చనిపోయాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈడబ్ల్యూఎస్ కాలనీలో మంగళవారం యాదగిరి భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. యాదగిరికి భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. తలసానితో పాటు మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. గోదాస్ యాదగిరి మృతి పట్ల పీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజవర్గం ఇన్‌చార్జి కోట నీలిమ సంతాపం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎస్. శ్రీనివాసరావు పార్టీ శ్రేణులతో కలిసి యాదగిరి భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

పరారీలో సినీ నటి సౌమ్య జాను

బంజారాహిల్స్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): హోంగార్డు పై దాడి చేసిన కేసులో సినీ నటి సౌమ్య జాను పరారీలో ఉన్నట్టు పోలీసులు పేర్కొన్నారు. బంజారాహిల్స్ రోడ్ నంబరు 12లో ట్రాఫిక్ హోంగార్డు విఘ్నేష్ ఈనెల 24వ తేదీ రాత్రి డ్యూటీ నిర్వహిస్తున్నాడు. రాత్రి 8.30 గంటల సమయంలో అగ్రసేన్ జంక్షన్ వద్ద జాగ్వర్ కారులో ఓ మహిళ రాంగ్‌రూట్‌లో వచ్చింది. హోం గార్డు గమనించి కారును ఆపాడు. మహిళ కారులో నుంచి కిందకు దిగి రెచ్చిపోయింది. హోంగార్డును దుర్భాషలాడి అతడిపై చేయి చేసుకుంది. విధులను అడ్డుకోవడంతోపాటు హోంగార్డు వేసుకున్న లైఫ్ జాకెట్‌ను చించి, సెల్‌ఫోన్ లాక్కొని కింద పడేసి ధ్వంసం చేసింది. హంగామా చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించింది. హోం గార్డు విఘ్నేష్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆమెపై కేసు నమోదు చేశారు. దర్యాప్తులో దాడిచేసింది సౌమ్య జాను అని తేలింది. ప్రస్తుతం ఆమె పరారీలో ఉన్నారని పోలీసులు చెబుతున్నారు.

బాలుడి బ్రెయిన్ డెడ్

● అవయవాలు సేకరించిన జీవన్‌దాన్ సభ్యులు



అకీరానందన్ (ఫైల్)

సనత్‌నగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): బ్రెయిన్‌డెడ్ అయిన బాలుడి నుంచి జీవన్‌దాన్ సభ్యులు అవయవాలు సేకరించారు. వరంగల్ పల్లేరుగూడకు చెందిన బొమ్మ అకీరానందన్(11) ఈనెల 25న తల తిరగడం, వాంతులు కావడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. కుటుంబ సభ్యులు వెంటనే హైటెక్ సిటీలోని యశోద ఆస్పత్రికి తరలించారు. చికిత్సకు స్పందించకపోవడంతో బ్రెయిన్‌డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. జీవన్‌దాన్ సభ్యులు, బాలుడి తల్లిదండ్రులను ఒప్పించి, 2 కిడ్నీలు, లివర్, 2 కార్నియాలను సేకరించారు.

మాదాపూర్‌లో రోడ్లు అధ్వానం



వాహనదారులు, ప్రజల ఇబ్బంది

మోతీనగర్ ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): నగరంలో ప్రముఖ ప్రాంతం మాదాపూర్. ఐటీ రంగానికి ప్రధాన కేంద్రం. ఆ ప్రాంతంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. పెద్ద పెద్ద గుంతలతోపాటు బీటలు వారాయి. హైటెక్ సిటీ, మైండ్‌స్పేస్ ప్రాంతాల పక్కన ఉన్న విఠల్‌రావునగర్‌లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. జైహింద్ ఎన్‌క్లేవ్, దుర్గం చెరువు రోడ్డు ప్రాంతాల్లో పలుచోట్ల అలానే ఉన్నాయి. విఠల్‌రావునగర్ కోదండరామ రామలింగేశ్వరస్వామి దేవస్థానానికి వెళ్లే ప్రధాన రోడ్డును డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం కోసం ఎనిమిది నెలల క్రితం తవ్వి అలాగే వదిలేశారు. దీంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు రోడ్లకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

జైహింద్ ఎన్‌క్లేవ్ రోడ్డు దుస్థితి



మాదాపూర్‌లో కంకర లేచిన రోడ్డు

రోడ్డు కబ్జాకు యత్నం

● రహదారి మధ్యలో పాతిన ఇనుపరాడ్లు

● అడ్డుకున్న బ్రాహ్మణవాడి వాసులు



రోడ్డు కబ్జా వివరాలు వెల్లడిస్తున్న బ్రాహ్మణవాడి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు; ఇన్‌సెట్‌లో రోడ్డుకు మధ్యలో ఏర్పాటు చేసిన ఇనుపరాడ్లు

బేగంపేట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఖాళీ స్థలం పక్కన గల 25 అడుగుల రోడ్డుపై స్థల యజమాని కన్ను పడింది. దీన్ని కబ్జా చేసేందుకు రోడ్డు మధ్యలో ఇనుపరాడ్లు, షీట్స్ వేయడానికి యత్నించడంతో స్థానికులు అడ్డుకున్నారు. విషయం పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మంగళవారం ఆ రోడ్డు వద్ద బ్రాహ్మణవాడి వెల్ఫేర్ అసోసియేషన్-ఎయిర్‌లైన్స్ అపార్ట్‌మెంట్స్ 24 ఫ్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

బేగంపేట డివిజన్ బ్రాహ్మణవాడి లేన్ నంబరు 8లో ఖాళీ స్థలం పక్కన 25 అడుగుల రోడ్డు ఉంది. 2014లో అప్పటి, ప్రస్తుత ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, కార్పొరేటర్ టి. మహేశ్వరి సీసీ రోడ్డు నిర్మించారు. ఖాళీ స్థలం యజమాని రోడ్డును కబ్జా చేసేందుకు ఇటీవల రహదారి మధ్యలో ఇనుపరాడ్లు పాతి రేకులు వేయడానికి యత్నించాడు. స్థానికులు అడ్డుకోవడంతో కొందరు గూండాలు చంపుతామని బెదిరించారన్నారు. ఈ విషయమై బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, దీంతో సీపీని కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు. రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన రాడ్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ వ్యక్తులకు చెందిన స్థలం దిగువన నాలా పక్కన గల సుమారు రెండువేల గజాల స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని, దీనిపై బాలానగర్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశామని బీజేపీ నేత విజయకుమార్ తెలిపారు. 2013 సేల్ డీడ్‌లో 8748 చదరపు గజాలు తమదని, 2024లో ప్రభుత్వ స్థలాన్ని కలిపి 9680 చదరపు గజాలుగా తప్పుడు డాక్యుమెంట్ సృష్టించారని చెప్పారు. ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ఆయన కోరారు.

విషయం తెలుసుకున్న కార్పొరేటర్ టి. మహేశ్వరి రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన రాడ్లను మంగళవారం పరిశీలించారు. తొలగించాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. సమావేశంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్‌ముదిరాజ్, రాజేందర్, అంజిబాబు, విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గం ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మునీర్‌ఖాన్, స్థానికులు పాల్గొన్నారు.

నాట్కో ప్రభుత్వ పాఠశాలలో కలెక్టర్ తనిఖీ

● ఉపాధ్యాయుల కొరతపై ఆరా

● సర్దుబాటు చేయాలని విద్యాశాఖాధికారులకు ఆదేశం



పాఠశాల ఆవరణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

బోరబండ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): నాట్కో ప్రభుత్వ పాఠశాలను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలలో 1,523 మంది విద్యార్థులు ఉంటే.. 36 మంది టీచర్లు మాత్రమే ఉన్నారని, సమీపంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి ఎందుకు సర్దుబాటు చేయలేదన్నారు. 20 మంది ఉపాధ్యాయులను తక్షణమే సర్దుబాటు చేయాలని విద్యాశాఖాధికారులను ఆదేశించారు.

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మార్చిలో జరిగే పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, సబ్జెక్ట్ టీచర్‌లు విద్యార్థులను దత్తత తీసుకొని పరీక్షలకు సిద్ధం చేసి వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. అసంపూర్తిగా నిలిచిపోయిన మరుగుదొడ్ల పనులను తక్షణమే పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రోహిణి, ఖైరతాబాద్ మండల ఉప విద్యాశాఖాధిరి శామ్యూల్ రాజ్, నాట్కో పాఠశాల హెచ్ఎం గీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీల వాటా సాధనకై
మార్చి 1 నుంచి మహా పాదయాత్ర



పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వినయ్‌కుమార్, నరేందర్‌గౌడ్, బత్తుల సిద్దేశ్వర్ తదితరులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): దేశంలో బీసీలకు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని పలువురు వక్తలు అన్నారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, హిందూ బీసీ మహాసభ ఆధ్వర్యంలో మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

చట్టసభల్లో బీసీల వాటా సాధన కోసం మార్చి 1 నుంచి 20 రోజుల పాటు మహావీరుడు పండుగల సాయన్న గ్రామం మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం మిర్జాన్ పల్లి నుంచి సర్దార్ సర్వాయి పాపన్న గ్రామం ఖిలాషాపూర్ వరకు చేపట్టనున్న మహా పాదయాత్ర పోస్టర్, కరపత్రాలను బీసీ మేధావి డాక్టర్ పి. వినయ్‌కుమార్, జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్, ఆయా సంఘాల అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్, బత్తుల సిద్దేశ్వర్, తెలంగాణ బీసీ జనసభ అధ్యక్షుడు రాజారాం యాదవ్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చట్టసభల్లో బీసీలకు వాటా లేకపోవడంతో తమ గొంతు వినిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. చట్టసభల్లో తమ వాటా సాధించే వరకూ పోరాటం ఆగదన్నారు. పాదయాత్ర ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ, బెల్లి లలితక్క, షేక్ బందగీ, శ్రీకాంతాచారి, మారోజు వీరన్న, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ గ్రామాల మీదుగా మార్చి 20 వరకు సాగుతుందన్నారు. యాత్రను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వివిధ ప్రజా, సామాజిక సంఘాల నాయకులు రమణ, వెలుగు వనిత, ఏటిగడ్డ అరుణ పటేల్, పి. వనజ, సుంకరి ఆనంద్, డాక్టర్ కంటే సాయన్న తదితరులు పాల్గొన్నారు.

బీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి సస్పెన్షన్

మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు కవిత కూడా..

పంజాగుట్ట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): బహుజన టీచర్స్ ఫెడరేషన్(బీటీఎఫ్)లో బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ సంఘం వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన బీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి, మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు కవితను సస్పెండ్ చేస్తున్నామని, వారి ప్రాథమిక సభ్యత్వాలను రద్దు చేస్తున్నామని బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము రమేష్ ప్రకటించారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా చెప్పుకుంటూ ఇటిక్యాల రవీందర్ రంగారెడ్డి జిల్లాలో వసూళ్లకు పాల్పడుతున్నాడని తమ దృష్టికి వచ్చిందని, అతనికి తమ సంఘంతో ఎలాంటి సంబంధం లేదన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జరిగింది. ఇందులో పలు అంశాలను చర్చించారు. అనంతరం గౌరవాధ్యక్షుడు చిలుకా దేవశంకర్, ఉపాధ్యక్షుడు టి.సుధీర్‌తో కలిసి రమేష్ మాట్లాడారు. యాదగిరి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడమే కాకుండా నగర పరిసరాల్లో రియల్ ఎస్టేట్ దందాలలో సంఘం పేరు వాడుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. కవిత కూడా సంఘం నియమ నిబంధనలను ఉల్లంఘించారన్నారు. మేడ్చల్ జిల్లా కమిటీని రద్దు చేస్తున్నామని తెలిపారు. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు పునః ప్రారంభం కాకముందే ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలను, అటెండర్లు, విద్యా వలంటీర్లను నియమించాలని వారు డిమాండ్ చేశారు. జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో ఫెడరేషన్ నాయకులు రమేష్, అశోక్, రవీందర్, రాజయ్య, మల్లేష్, విజయ్ కుమార్, రాజలింగం, రాజనర్సయ్య, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

'సోలార్ విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి'

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): పీఎం సూర్య ఘర్ బిజిలీ యోజన సోలార్ విద్యుత్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్‌గౌడ్ సూచించారు. ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో మంగళవారం తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంపై సెమినార్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన సోలార్ యూనిట్ల కాంట్రాక్టర్లతో పథకంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి వాతావరణం అనుకూలంగా ఉంటుందని, పీఎం సూర్య ఘర్ ఉచిత పథకంతో దరఖాస్తు చేసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతుందన్నారు. సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శీహరిబాబు, ఉపాధ్యక్షుడు రాజేష్ పరకాల, సంయుక్త కార్యదర్శులు బాబు నాయుడు, శ్రీనివాస్, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన సోలార్ ప్యానల్స్ ఇంటిగ్రేటర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

3 కిలోవాట్లకు రూ. 78 వేల రాయితీ

పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంలో కిలో వాట్‌కు రూ. 30 వేలు, 2 కిలోల వాట్స్ వరకు రూ. 60 వేలు, 3 కిలోల వాట్ నుంచి 10 కిలోల వాట్ వరకు రూ. 78 వేల రాయితీని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం సోలార్ ప్లాంట్లు ఏర్పాటుచేసుకునే వారికి ఇదే తరహాలో రాయితీ ఇస్తే రాష్ట్రవ్యాప్తంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే వారి సంఖ్య లక్షల్లోకి చేరుకుంటుందని, దీంతో పీక్ అవర్‌లో ఇతర రాష్ట్రాల నుంచి అధిక ధరకు విద్యుత్ కొనాల్సిన అవసరం తగ్గిపోతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు కార్యాలయాల్లో సోలార్ ప్లాంట్లు పెద్దఎత్తున అందుబాటులోకి తీసుకురావాలని, భవిష్యత్‌లో డిస్కంలు ఇచ్చే విద్యుత్ మీటర్ల స్థానంలో స్మార్ట్ నెట్‌మీటర్లు ఇవ్వాలని అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రానున్న రోజుల్లో ఫార్మాలో నంబర్ 1గా భారత్

● క్వీన్స్‌లాండ్ ఇన్‌వెస్ట్‌మెంట్ సదస్సులో వక్తలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): హెల్త్‌కేర్, ఫార్మా రంగాల్లో ఆవిష్కరణలు, పరిశోధనలకు ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ పెట్టింది పేరని, ఆస్ట్రేలియా ఫార్మా ఎగుమతుల్లో 70 శాతం ఇక్కడి నుంచే ఉంటాయని క్వీన్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సౌత్ ఏషియా కమిషనర్ అభినవ్ భాటియా తెలిపారు. బయో ఏషియా సదస్సులో భాగంగా నోవాటెల్ హోటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సదస్సులో నిపుణులతో కలిసి మాట్లాడారు. హెల్త్‌కేర్ రంగంలో ఆస్ట్రేలియా ఆవిష్కరణలు, భారత్‌లోని నిపుణులైన మానవనరులను ఒకతాటిపైకి చేర్చేందుకు తాము ముందుకు వచ్చామన్నారు. రానున్న దశాబ్దాల్లో ఫార్మా రంగంలో ప్రపంచంలోనే మొదటి స్థానానికి భారత్ చేరుకుంటుంని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ బయో ఇంజనీరింగ్ అండ్ నానోటెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ అలెన్ రోవన్ మాట్లాడుతూ.. భారత్‌లో ఫార్మా రంగ విస్తరణకు అనుకూల వాతావరణం ఉందని, దీనికి క్వీన్‌లాండ్ టెక్నాలజీని అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. యూనివర్సిటీ ఆఫ్ సదరన్ క్వీన్‌లాండ్ డీన్ ప్రొఫెసర్ ప్రసాద్ యార్లగడ్డ మాట్లాడుతూ.. టెక్నాలజీ మార్పిడి కోసం ఇండియాలోని యూనివర్సిటీలు, ఫార్మా సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని తెలిపారు. ఇతర దేశాలతో పోల్చితే తక్కువ ఖర్చుతో, ప్రపంచం విశ్వసించే డాటాను అందిస్తామని క్లినియల్స్ ఫౌండర్ సీఈఓ మారి బేరి తెలిపారు. సదస్సులో సదరన్ ఆర్‌ఎన్‌ఏ బిజినెస్ హెడ్ క్రిస్‌వాజ్, ఏషియా సంస్థ సీఈఓ డాక్టర్ రంజీత్ ఎస్ ఆజ్మానీ, క్విఐఎంఆర్ బెర్‌హోగర్ డైరెక్టర్ హెడ్ తమన్నా మోనెమ్ మాట్లాడారు.

ఆకట్టుకున్న విద్యార్థుల చిత్రాలు

ఎర్రగడ్డ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): సంస్కార ది లైవ్ స్కూల్లో మంగళవారం ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులు గీసిన చిత్రాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ ఫౌండర్ సీఈవో ఎ. మోహన్‌వంశీ మాట్లాడుతూ.. స్కూళ్లలో నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాలు విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు.

ఖరీదైన వాహనాలే టార్గెట్

● ఆంధ్రా నుంచి వచ్చి తెలంగాణలో చోరీలు

● నిందితుల అరెస్ట్.. ఐదు బైక్‌లు స్వాధీనం

మంగళ్‌హాట్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చి నగరంలో ఖరీదైన వాహనాలను దొంగిలిస్తున్న ముఠాను సుల్తాన్ బజార్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి ఐదు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్ మంగళవారం వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లాకు చెందిన జి.రామాంజనేయులు(21), గోగుల గోపాలకృష్ణ(20), షేక్ కసినపల్లి బాషా(24) ముఠాగా ఏర్పడి తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఖరీదైన బైక్‌లను దొంగిలించేవారు. గత ఏడాది అక్టోబర్‌లో హైదరాబాద్ గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక బైక్‌ను, నవంబర్‌లో అఫ్జల్‌గంజ్ పీఎస్ పరిధిలో మరో బైక్ దొంగిలించి గుంటూరుకు తరలించారు. ఈనెలలో సూర్యాపేట టూ టౌన్ పీఎస్ పరిధిలో రెండు బైక్‌లను, హైదరాబాద్ సుల్తాన్‌బజార్ పరిధిలో ఒక బైక్ దొంగిలించి మహాత్మాగాంధీ బస్‌స్టేషన్(ఎంజీబీఎస్)లో పార్క్ చేశారు. మూడు రోజుల క్రితం గుంటూరు నుంచి మిగతా రెండు బైక్‌లను విక్రయించేందుకు నగరానికి తీసుకుచ్చి ఎంజీబీఎస్‌లో పార్క్ చేశారు. వీటిని అమ్మేందుకు రెండు బుల్లెట్ బైక్‌లపై ముగ్గురు నిందితులు మంగళవారం కాచిగూడ ఎక్స్‌రోడ్ మీదుగా కింగ్ కోఠి వెళ్తున్నారు. తనిఖీలు చేస్తున్న పోలీసులు వారిని ఆపారు. అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని రెండు బుల్లెట్ బైక్‌ల నంబర్లను పరిశీలించి దొంగిలించిన వాహనాలుగా గుర్తించారు. విచారించగా ఆంధ్రా నుంచి బస్సులో వచ్చి దొంగిలించిన వాహనాలను కింగ్‌కోఠిలో అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు తేలింది. ఐదు బైక్‌లను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించామని డీసీపీ తెలిపారు. కేసును ఛేదించిన పోలీసు సిబ్బందిని అభినందించారు.

అట్రాసిటీ కేసులో నలుగురికి జైలు శిక్ష

బోరబండ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ కేసులో నలుగురికి సికింద్రాబాద్‌లోని ఆరో ఏఎంఎస్‌జే కోర్టు జైలు శిక్ష విధించిందని ఎస్‌ఆర్‌నగర్ డివిజన్ ఏసీపీ వెంకరమణ తెలిపారు. ఎస్‌పీఆర్ హిల్స్‌కు చెందిన పి. కమలమ్మ, పి. వెంకటేష్, పి. సురేష్, ఎస్. రంజిత అలియాస్ పి. లావణ్యపై ఎస్‌ఆర్‌నగర్ పోలీసులు 2017లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. మంగళవారం కేసును విచారించిన న్యాయాధికారి ఎం. జాక్సన్ నలుగురికీ ఏడాది జైలు శిక్ష, ఐదువందల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

కారు చోరీ చేసేందుకు క్రేన్ బుకింగ్

● బెడిసి కొట్టిన పథకం.. పోలీసుల అదుపులో నిందితులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): కారును లేటెస్ట్‌గా చోరీ చేయాలనుకున్నాడు. మారు తాళం చేసే వారిని ఆన్‌లైన్‌లో సంప్రదించి రప్పించి తాళం చేయించాడు. వాహనం స్టార్ట్ కాలేదు. దీంతో కారును అపహరించేందుకు క్రేన్ బుక్ చేశాడు. అంతలో వాహనం యజమాని రావడంతో పథకం తారుమారయింది. వివరాల్లోకి వెళ్తే.. ప్రేంనగర్‌లో నివసిస్తున్న ఎలియోన్ డీక్రూజ్ వ్యాపారం చేస్తుంటాడు. తన ఇంటి ఎదుట కారు పార్క్ చేసే స్థలం లేకపోవడంతో సమీపంలో రోడ్డుపై పార్క్ చేస్తుంటాడు. మీ కారులో ఎవరో ఏదో చేస్తున్నారని కాలనీకి చెందిన వారు సోమవారం రాత్రి ఎలియోన్ డీక్రూజ్‌కు చెప్పారు. యజమాని అక్కడికి వెళ్లి స్థానికుల సహాయంతో నిందితులను పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. కారును చోరీ చేసేందుకు ప్రయత్నించిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన అబుజార్ అబ్బాస్‌తో పాటు ఆన్‌లైన్‌లో తాళం చెవి తయారు చేసేందుకు వచ్చిన మరో ఇద్దరు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

రైడింగ్ కోసం బైక్‌ల చోరీ

● విద్యార్థుల ముఠా అరెస్ట్.. 8 వాహనాలు స్వాధీనం

ఖైరతాబాద్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): సరదాల కోసం రోడ్లపై కనిపించే యమహా, డ్యూక్ బైక్‌లు చోరీ చేస్తున్న విద్యార్థుల ముఠాను ఖైరతాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఖైరతాబాద్ ఆనంద్‌నగర్‌కాలనీకి చెందిన ఓ వ్యక్తి న్యాయమూర్తి వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. న్యాయమూర్తి తన ద్విచక్రవాహనాన్ని నడుపుకోమని డ్రైవర్‌కు ఇచ్చారు. వాహనం చోరీ కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా ఓ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా స్నేహితులతో కలిసి వాహనాలను చోరీ చేసి సరదాగా రైడింగ్ చేస్తున్నామని అంగీకరించాడు. ముగ్గురు యువకులతోపాటు ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకున్నామని సైఫాబాద్ ఏసీపీ సంజయ్‌కుమార్ తెలిపారు. నిందితులు ఇంజనీరింగ్, ఇంటర్మీడియట్ చదువుతున్నారన్నారు. వారి నుంచి ఏడు యమహా వాహనాలు, ఒక డ్యూక్ బైక్ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

అల్మారాలో నగలు మాయం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): అల్మారాలో భద్రపరిచిన నగలు, వజ్రాభరణాలు మాయమయ్యాయి. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 4 స్టోన్ వాలీ అపార్ట్‌మెంట్‌లో బీగల సంయుక్త నివసిస్తోంది. ఈ నెల 24న ఫంక్షన్‌కు వెళ్లి వచ్చి వజ్రాలు, బంగారు అభరణాలు బీరువాలో పెట్టింది. రెండు గంటల తరువాత బీరువా తెరిచి చూడగా అందులో వజ్రాలు పొదిగిన బంగారు గొలుసు, చెవి కమ్మలు, గొలుసు కనిపించకపోవడంతో బాధితురాలు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాటి విలువ రెండులక్షల రూపాయలు ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.



తుకారాంగేట్‌లోని అంగన్‌వాడి సెంటర్‌లో ప్రీ స్కూలుపై చిన్నారుల తల్లిదండ్రులకు మంగళవారం అవగాహన కల్పించారు. ప్రీ స్కూలులో చెప్పే పాఠాలు ఇతర అంశాలపై తల్లిదండ్రులకు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో టీచర్ వి.శోభారాణి, ప్రవీణ్ కుమార్‌లు పాల్గొన్నారు.

- అడ్డగుట్ట,ఆంధ్రజ్యోతి



విజయ సంకల్ప యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శ్యాంసుందర్ గౌడ్, శ్రీ గణేష్, పార్టీ శ్రేణులు

విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 29న గురువారం కంటోన్మెంట్ నియోజకవర్గంకు వస్తున్న బస్సు యాత్ర (విజయ సంకల్ప యాత్ర)ను విజయవంతం చేయాలని మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్యాంసుందర్‌గౌడ్ కోరారు. మంగళవారం మహేంద్ర హిల్స్‌లో కంటోన్మెంట్ బీజేపీ పార్టీ శ్రేణులతో కలిసి మహంకాళి జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీగణేష్‌లు విజయ సంకల్ప యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ... విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేసేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు విజయానంద్, సతీష్, నర్సింగరావు, పరశురామ్, బీఎన్ శ్రీనివాస్, రాజ్‌మల్లేష్, వీరేందర్ గౌడ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజలపై సమీక్ష నిర్వహించిన ట్రస్ట్ సభ్యులు

ప్రత్యేక పూజలపై దృష్టి

ఆలయ ట్రస్ట్ సభ్యులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : అడ్డగుట్ట డివిజన్‌లోని శ్రీ మార్కండేయ దేవాలయంలో జరిగే హోమాలు, ప్రత్యేక పూజలపై మంగళవారం ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. బుధవారం జరిగే పూజా కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు రాకను గమనించిన ట్రస్ట్ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక రివ్యూ సమావేశంలో చర్చించుకున్నారు. ఈనెల 28 వరకు ప్రతిష్ఠా మహోత్సవాలు ముగింపు కావడంతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ముగింపు మహోత్సవం రోజున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావులు పాల్గొననున్నారన్నారు

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి



వృద్ధురాలి మృతదేహం

అడ్డగుట్ట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎదుట 219 నెంబర్ బస్టాపు వద్ద మంగళవారం ఫుట్‌పాత్‌పై అపస్మారకస్థితిలో పడి ఉన్న 80 ఏళ్ల వృద్ధురాలిని పెట్రోలింగ్ కానిస్టేబుల్ రాము గమనించి గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కొద్దిసేపటికే ఆమె మరణించింది. మృతురాలి ఒంటిపై ఎరుపు రంగు జాకెట్, పూలరంగు చీర ఉన్నట్టు గోపాలపురం ఎస్సై వేణుగోపాల్ తెలిపారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రిలో మార్చురీలో భద్రపరిచామని, వృద్ధురాలిని గుర్తుపట్టిన వారు 8712660248, 8712661249 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

ఉపాధ్యాయుడు అదృశ్యం



ఎ.ఎన్.కిషోర్

బౌద్ధనగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): అస్తమాతో బాధపడుతున్న ఓ ప్రైవేట్ ఉపాధ్యాయుడు అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సబిత తెలిపిన వివరాల ప్రకారం.. నామాలగుండు బీదలబస్తీకి చెందిన ఎ.ఎన్.కిషోర్ (53) దిల్‌సుఖ్‌నగర్‌లో ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఈనెల 26వ తేదీ తెల్లవారుజామున ఇంట్లో ఎవ్వరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. కిషోర్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావటంతో అతని కోసం పలుచోట్ల గాలించినా ఫలితం లేదు. దీంతో భార్య ఆకుల సంతోషికుమారి తన భర్త కనిపించటంలేదని సోమవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదుచేసింది. గత ముప్పై సంవత్సరాల నుంచి ఆస్తమా వ్యాధితో బాధపడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ప్రాంతంలో మహిళ ..



గౌరమ్మ

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ నాగేంద్రబాబు తెలిపిన వివరాల ప్రకారం బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లో జె.కుమార్ తన తల్లి గౌరమ్మ (54)తో కలిసి ఉంటున్నాడు. ఈ క్రమంలో 10 రోజుల క్రితం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆమె తిరిగిరాలేదు. గతంలో కూడా ఇలానే బయటకువెళ్లి గౌరమ్మ నాలుగురోజుల తరువాత ఇంటికి తిరిగి వచ్చింది. దీంతో తన తల్లి గతంలో లాగానే తిరిగి వస్తుందనుకుని కుమార్ వేచి చూశాడు. కానీ దాదాపు 10 రోజులు కావస్తున్నా తల్లి గౌరమ్మ ఇంటికి తిరిగిరాలేదు. దీంతో బంధువులను, తెలిసినవారిని ఆరా తీసినా ఫలితం లేకుండాపోయింది. ఈ క్రమంలో అనుమానం వచ్చిన కుమార్ బోయిన్‌పల్లి పోలీసులను ఆశ్రయించాడు. మిస్సింగ్ కేసుగానమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ బడులను కాపాడుకుందాం

విద్యా వ్యవస్థపై మండల కమిటీ సమావేశం

అడ్డగుట్ట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ బడుల్లో సౌకర్యాల కల్పించేందుకు పనిచేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బాలల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం అడ్డగుట్టలోని బాబు జగ్జీవన్‌రాం కమ్యూనిటీహాలులో జరిగిన విద్యావ్యవస్థపై మండల కమిటీ ప్రత్యేక సమావేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారేడుపల్లి మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ బడుల్లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత 30 ఏళ్ల నుంచి ఈ బడుల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఇంటికే పరిమితం అయ్యారని, ప్రతి బడి నుంచి డ్రాప్ ఔట్ పిల్లల జాబితా తయారు చేసుకుని పిల్లల ఇంటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి మళ్లీ బడికి పంపించేందుకు ఎంవీ ఫౌండేషన్, బాలల హక్కుల పరిరక్షణ సమితిలతో పాటు ఇతర స్వచ్ఛంద సంస్థలు పనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వివిద స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు వివిద పార్టీల నాయకులు ఆర్ మల్లేష్, సమ్మమ్మ, అజయ్‌బాబు, శ్రీనివాస్, నర్సింగ్‌రావు, ప్రవీణ్, నర్సింహ, గోపీ, రాంలీల, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధులు సువర్ణ, భాగ్యలు పాల్గొన్నారు.

బడిలో పిల్లల్ని చేర్చుకోవడంలేదు - భాగ్య



చదువుకుందామంటే ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు లేవు. చదువుకుంటానంటే బడుల్లో టీచర్లు చేర్చుకోవడంలేదు. మురికివాడ బస్తీలో ఉన్న నిరుపేద కుటుంబంలో ఉన్న పిల్లలు బడికి దూరం అయినప్పటికీ ఎం.వీ ఫౌండేషన్ సంస్థ మోటివేషన్ ద్వారా మళ్లీ పిల్లల్ని బడికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ అంబేద్కర్‌నగర్ బస్తీలో ఉన్న ప్రభుత్వ బడిలో ఒకే ఒక టీచర్ ఉంది. పిల్లల్ని చేర్చుకోవాలని చెబితే చేర్చుకోవడంలేదు. చాలాసార్లు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశాం.

ప్రభుత్వబడుల్లో సౌకర్యాలు లేవు - సువర్ణ



అడ్డగుట్టలో ఉన్న ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఎంవీ ఫౌండేషన్ ద్వారా ఒక టీచర్‌ను ఏర్పాటు చేసి పిల్లలకు చదువు చెప్పిస్తున్నాం. ఈ బడిలో 286 మంది విద్యార్థులు చదువుతున్నప్పటికీ 8 మంది టీచర్లు మాత్రమే చదువు చెబుతున్నారు. వీరిలో ఒకరో ఇద్దరో సెలవుపై ఉంటారు. టీచర్లు ఉదయం ఆలస్యంగా వస్తారు. సాయంత్రం స్కూలు సమయం ముందే వెళ్లిపోతున్నారు. మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అనేకసార్లు విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాం. ఇంకో నెలరోజులైతే ఇక్కడ పనిచేస్తున్న టీచర్లు టెన్త్ పేపర్లు దిద్దడానికి వెళ్తుంటారు. కొత్త విద్యా సంవత్సరం వస్తుంది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వ ప్రభుత్వ బడులపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రానున్న రోజుల్లో ఫార్మా నెంబర్ 1గా భారత్

క్వీన్స్‌లాండ్ ఇన్‌వెస్ట్‌మెంట్ సదస్సులో వక్తలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): హెల్త్‌కేర్, ఫార్మా రంగాల్లో ఆవిష్కరణలకు, పరిశోధనలకు ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ పెట్టింది పేరని, ఆస్ట్రేలియా ఫార్మా ఎగుమతుల్లో 70 శాతం ఇక్కడి నుంచే ఉంటాయని క్వీన్ లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ సౌత్ ఏషియా కమిషనర్ అభినవ్ భాటియా తెలిపారు. బయో ఏషియా సదస్సులో భాగంగా నోవాటెల్ హోటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సదస్సులో నిపుణులతో కలిసి మాట్లాడారు. హెల్త్‌కేర్ రంగంలో ఆస్ట్రేలియా ఆవిష్కరణలు, భారత్‌లోని నిపుణులైన మానవవనరులు ఒకతాటిపై చేర్చేందుకు తాము ముందుకు వచ్చామన్నారు. రానున్న దశాబ్దాల్లో ఫార్మా రంగంలో ప్రపంచంలోనే మొదటి స్థానానికి భారత్ చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ బయో ఇంజనీరింగ్ అండ్ నానోటెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ అలెన్ రోవన్ మాట్లాడుతూ కేరళలో బర్డ్‌ఫ్లూ వ్యాపించిన సమయంలో తమ వర్సిటీ పరిశోధనల ద్వారా రూపొందించిన వ్యాక్సిన్‌ను అందించి సహకరించామని గుర్తుచేశారు. భారత్‌లో ఫార్మా రంగ విస్తరణకు అనుకూల వాతావరణం ఉందని, దీనికి క్వీన్స్‌లాండ్ తమ టెక్నాలజీని అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. యూనివర్సిటీ ఆఫ్ సదరన్ క్వీన్‌లాండ్ డీన్ ప్రొఫెసర్ ప్రసాద్ యార్లగడ్డ మాట్లాడుతూ టెక్నాలజీ మార్పిడి కోసం ఇండియాలోని యూనివర్సిటీలు, ఫార్మా సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని తెలిపారు. ఇతర దేశాలతో పోల్చితే తక్కువ ఖర్చుతో, ప్రపంచం విశ్వసించే డాటాను అందిస్తామని క్లినియల్స్ ఫౌండర్ సీఈఓ మారి బేరి తెలిపారు. సదస్సులో సదరన్ ఆర్ఎన్ఏ బిజినెస్ హెడ్ క్రిస్‌వాజ్, ఏషియా సంస్థ సీఈఓ డాక్టర్ రంజీత్ ఎస్ ఆజ్మానీ, క్యిఐఎంఆర్ బెర్‌హోగర్ డైరెక్టర్ హెడ్ తమన్నా మోనెమ్ మాట్లాడారు.

ఖరీదైన వాహనాలే టార్గెట్

- ఆంధ్రా నుంచి వచ్చి తెలంగాణలో చోరీలు
- అరెస్ట్ చేసిన పోలీసులు
- నాలుగు బుల్లెట్ బైక్‌లు , ఒక హీరో బైక్ స్వాధీనం

మంగళ్‌హాట్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చి నగరంలో ఖరీదైన వాహనాలను దొంగిలిస్తున్న ముఠాను సుల్తాన్ బజార్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి ఐదు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్ వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన జి.రామాంజనేయులు(21), గోగుల గోపాలకృష్ణ(20), షేక్ కసినపల్లి బాషా(24)లు ఒక ముఠాగా ఏర్పడి తెలంగాణాలోని పలు ప్రాంతాల్లో ఖరీదైన బైక్‌లను దొంగిలించేవారు. గత ఏడాది అక్టోబర్‌లో హైదరాబాద్ గోపాలపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక బైక్‌ను, నవంబర్‌లో అఫ్జల్‌గంజ్ పీఎస్ పరిధిలో మరోబైక్‌ను దొంగిలించి గుంటూరుకు తరలించారు. ఈనెలలో సూర్యాపేట టూ టౌన్ పీఎస్ పరిధిలో రెండు బైక్‌లను, హైదరాబాద్ సుల్తాన్‌బజార్ పరిధిలో ఒక బైక్‌ను దొంగిలించి మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ (ఎంజీబీఎస్) పార్కింగ్‌లో పార్క్ చేశారు. మూడు రోజుల క్రితం గుంటూరు నుంచి మిగతా రెండు బైక్‌లను విక్రయించేందుకు నగరానికి తీసుకుచ్చి ఎంజీబీఎస్‌లో పార్క్ చేశారు. వీటిని అమ్మేందుకు రెండు బుల్లెట్ బైక్‌లపై ముగ్గురు నిందితులు మంగళవారం కాచిగూడ ఎక్స్ రోడ్ మీదుగా కింగ్ కోఠికి వెళ్తుండగా అక్కడే తనిఖీలు చేస్తున్న సుల్తాన్‌బజార్ పోలీసులు వారిని ఆపారు. వారి కదలికలు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని రెండు బుల్లెట్ బైక్‌ల నెంబర్లను పరిశీలించి దొంగిలించిన వాహనాలుగా గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా ఆంధ్రా నుంచి బస్సులో వచ్చి దొంగిలించిన వాహనాలను కింగ్‌కోఠిలో అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు తేలింది. దీంతో ఐదు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.



నిందితులు, వారు దొంగిలించిన వాహనాలతో పోలీసులు

ఖరీదైన వాహనాలే టార్గెట్

ఖరీదైన బుల్లెట్ వాహనాలే టార్గెట్‌గా వారు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. లాక్ చేసి ఉన్న బుల్లెట్ వాహనాన్ని దొంగిలించి నేరుగా ఎంజీబీఎస్‌లోని పార్కింగ్ ప్రాంతంలో పెట్టి ఒక్కొక్కటిగా అమ్మాలనేది నిందితుల ఉద్దేశమని అధికారులు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. నిందితుల అరెస్ట్‌లో కీలకంగా వ్యవహరించిన సుల్తాన్ బజార్ ఇన్‌స్పెక్టర్ కొత్తపల్లి ముత్తుతో పాటు అతని బృందాన్ని డీసీపీ రావుల గిరిధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో ఏసీపీ శంకర్, ఇన్‌స్పెక్టర్ కె.ముత్తు ఉన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు మ్యాన్ ఆఫ్ ది మంత్ అవార్డుల ప్రదానం



మ్యాన్ ఆఫ్ ది మంత్ అవార్డులు ప్రదానం చేస్తున్న రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌జైన్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి) : నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, అంకిత భావంతో విధి నిర్వహించిన 12 మంది ఉద్యోగులకు 'మ్యాన్ ఆఫ్ ది మంత్' భద్రతా అవార్డులను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ప్రదానం చేశారు. సికింద్రాబాద్ రైల్ నిలయంలో మంగళవారం జరిగిన భద్రత సమీక్ష సమావేశంలో సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్, గుంటూరు, నాందేడ్ డీఆర్‌ఎంలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్, విజయవాడ, నాందేడ్ డివిజన్‌లలో ఒక్కో డివిజన్‌లో ముగురు చొప్పున, హైదరాబాద్ డివిజన్‌లో ఒకరికి, గుంతకల్ డివిజన్‌లో ఇద్దరికి మ్యాన్ ఆఫ్ ది మంత్ భద్రతా అవార్డులు ప్రదానం చేశారు. రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ భద్రతా విధానాలను అనుసరించడంలో, ఇతర ఉద్యోగులను ప్రేరేపించడానికి అవార్డులు దోహద పడతాయని అన్నారు.

అశ్రిత బాలుర విజ్ఞాన విహార యాత్ర



విహారయాత్ర బస్సుకు జండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా శిశు సంక్షేమ అధికారి

పద్మారావునగర్,ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): అశ్రిత హోమ్‌లో ఉంటున్న బాలురకు విద్యతో పాటుగా విజ్ఞానం సైతం అందించాలని అశ్రిత స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి నాగరాజు అన్నారు. సమాజంలో నిరాదరణకు గురై వివిధ స్వచ్ఛంద సంస్థలలో ఎందరో నిర్భాగ్యులు జీవనం వెళ్లదీస్తునారు. నగరంలోని అనేక స్వచ్ఛంద సంస్థలు వీరికి భోజన వసతితో పాటుగా విద్యను సైతం అందిస్తున్నాయి. బోయగూడ కేంద్రంగా ఉన్న అశ్రిత స్వచ్ఛంద సంస్థ అజీమ్ ప్రేమ్‌జి ఫౌండేషన్, పీపుల్ హెల్పింగ్ చిల్డ్రన్ సంస్థల సహకారంతో హైదరాబాద్ నగరంలోని మూడు నాలాబజార్, హైదర్‌బస్తీ, సికిందరాబాద్ అశ్రిత హోమ్ కేంద్రాలలో ఉన్న 50 మంది బాలురను విజ్ఞాన యాత్రలో భాగంగా తిరుపతికి సమీపాన ఉన్న శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష ఉపగ్రహ ప్రయోగ కేంద్రానికి తీసుకొని వెళ్లారు. అక్కడ ఇస్రో సంస్థ చేపడుతున్న అంతరిక్ష ప్రయోగ కార్యక్రమాలను తెలుసుకొన్నారు. విహారయాత్రలో బాలురతో పాటుగా సంస్థ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, శేఖర్, హరీశ్‌చంద్ర, రాజు ఉన్నారు.

విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలి

పీసీసీ నాయకుడు వేణుగోపాల్‌స్వామి



సికింద్రాబాద్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): దేశ భవిష్యత్ దృష్ట్యా విద్యావంతులు, యువత రాజకీయాల్లోకి రావాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ నాయకుడు వేణుగోపాల్‌స్వామి పిలుపునిచ్చారు. సికింద్రాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేనివిధంగా మన దేశ జనాభాలో యువత శాతం అధికంగా ఉందని, ఏ దేశానికైనా యువత పెట్టని కోటగా పేర్కొన్నారు. సామాన్య యువకులు సైతం పార్లమెంట్‌లో అడుగుపెట్టాలని, తద్వారా రాజకీయపరమైన నిర్ణయాలు మెరుగ్గా ఉంటాయని అభిప్రాయపడ్డారు.

కుషాయిగూడలో వరుస చోరీలు

- తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసిన దొంగలు
- 20తులాల బంగారు నగల అపహరణ

ఏఎస్‌రావునగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసిన దుండగులు వరుస చోరీలకు పాల్పడ్డారు. కుషాయిగూడ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ సాయిప్రకాష్‌గౌడ్ కథనం ప్రకారం... ఏఎస్‌రావునగర్ డివిజన్ నార్త్ కమలానగర్‌లో నివాసం ఉండే బి.బి సుబ్రమణ్యం రిటైర్డ్ రైల్వే ఉద్యోగి ఆయన తన భార్యతో కలిసి ఈ నెల 25న ఇంటికి తాళం వేసి కాశీ యాత్రకు వెళ్లాడు. ఎదురుగా ఉండే సోదరుడు హరినారాయణమూర్తి రెండు రోజులుగా ఇంటిని గమనిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం పరిశీలించగా సుబ్రమణ్యం ఇంటి తాళం పగులగొట్టి తలుపులు తెరిచి ఉన్నాయి. ఆందోళనకు గురైన హరినారాయణమూర్తి లోనికి వెళ్లి చూడగా ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడిఉన్నాయి. వెంటనే కుషాయిగూడ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించారు. కాశీలో ఉన్న బాధితుడు సుబ్రమణ్యంతో మాట్లాడిన పోలీసులు ఇంట్లో భద్రపరిచిన నగలు, నగదు గురించి ఆరాతీశారు. దాదాపు 20తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు సుబ్రమణ్యం సోదరుడు హరినారాయణమూర్తి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

అలాగే భవానీనగర్‌లోని ఓ అపార్టుమెంట్‌లో ఉన్న ఓ సెక్యూరిటీ ఏజెన్సీ ఆఫీసులో చోరీకి యత్నించారు. అక్కడ ఎలాంటి నగలు, నగదు చోరీ జరగలేదని పోలీసులు తెలిపారు. అదే కాలనీలో మరో రెండు ఇళ్లల్లో కూడా చోరీకి యత్నించారని, ఎలాంటి దోపిడీ జరగలేదని పేర్కొన్నారు. సంఘటనా స్థలాలను మల్కాజిగిరి డీసీపీ పద్మజ, ఏసీపీ నరేష్, ఇన్‌స్పెక్టర్ మహేష్, క్లూస్‌టీం బృందాలు సందర్శించాయి. పరిసర సీసీకెమెరాలను పరిశీలిస్తున్నామని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని డీఐ సాయి ప్రకాష్‌గౌడ్ తెలిపారు.



సంఘటనా స్థలంలో పోలీసు అధికారులు

సోలార్ విద్యుత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

- అశోక్‌కుమార్ గౌడ్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): పీఎం సూర్య ఘర్ బిజిలీ యోజన సోలార్ విద్యుత్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్ గౌడ్ సూచించారు. ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో మంగళవారం తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంపై సెమినార్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన సోలార్ యూనిట్ల కాంట్రాక్టర్లతో పీఎం సూర్య ఘర్ బిజిలీ యోజన పథకంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి వాతావరణం అనుకూలంగా ఉంటుందని, పీఎం సూర్య ఘర్ ఉచిత పథకంతో దరఖాస్తు చేసుకుంటున్న వారి సంఖ్య పెరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శీహరిబాబు, ఉపాధ్యక్షుడు రాజేష్ పరకాల, సంయుక్త కార్యదర్శులు బాబు నాయుడు, శ్రీనివాస్, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన సోలార్ ప్యానల్స్ ఇంటిగ్రేటర్స్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు,



సెమినార్‌లో మాట్లాడుతున్న తెలంగాణ సోలార్ ఎనర్జీ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్ గౌడ్

3 కిలోవాట్లకు రూ. 78 వేల రాయితీ

పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకంలో 1 కిలో వాట్‌కు రూ. 30 వేలు, 2 కిలో వాట్స్ వరకు రూ. 60 వేలు, 3 కిలో వాట్ నుంచి 10 కిలోవాట్ వరకు రూ.78 వేల రాయితీని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇదే తరహాలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటుచేసుకునే వారికి రాయితీ అందిస్తే రాష్ట్రవ్యాప్తంగా సోలార్ విద్యుత్‌ఉత్పత్తి చేసేవారి సంఖ్య లక్షల్లోకి చేరుకుంటుందని, దీంతో పీక్ అవర్‌లో ఇతర రాష్ట్రాలనుంచి అధిక ధరకు విద్యుత్ కొనాల్సిన అవసరం తగ్గిపోతుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు కార్యాలయాల్లో సోలార్ ప్లాంట్లు పెద్దఎత్తున అందుబాటులోకి తీసుకురావాలని, భవిష్యత్‌లో డిస్కంలు ఇచ్చే విద్యుత్‌మీటర్ల స్థానంలో స్మార్ట్ నెట్‌మీటర్లు ఇవ్వాలని అసోసియేషన్ ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): పేద, మధ్య తరగతి ప్రజలకు చేయూతను అందించాలనే సదుద్దేశ్యంతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కార్యక్రమాలను ప్రారంభించారని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద 37 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ కింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్లు శేషు కుమారి, అరుణ గౌడ్, ఆకుల రూప తదితరులు పాల్గొన్నరు.

కనులపండువగా వేంకటేశ్వరస్వామి రథయాత్ర



రథయాత్రను ప్రారంభిస్తున్న జంపన ప్రతాప్, ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లి న్యూసిటీ కాలనీలో కొలువై ఉన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం 22వ బ్రహ్మోత్సవాలు వేద పండితుల సాక్షిగా ఆలయ చైర్మన్ జంపన్నప్రతాప్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఆరవరోజు సోమవారం రాత్రి నిర్వహించిన వేంకటేశ్వరస్వామి రథయాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ రథ యాత్ర సోమవారం రాత్రి 7 గంటలకు మహా హారతి ఇచ్చిన అనంతరం రథయాత్రను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ప్రారంభించారు. కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యురాలు జంపన్న విద్యావతి, లావణ్య, రాధిక, ఆలయ ప్రధాన అర్చకుడు పవన్‌స్వామి, అరచకులు దీపక్ స్వామి, శ్రీధర్ స్వాములు ఆలయ ప్రెసిడెంట్ నారాయణ, సెక్రటరీ లక్ష్మణ్, సభ్యులు జగన్నాధం, రామ్మోహన్, సాంబశివరావు, నర్సింగరావు, పెంటరెడ్డి, సుధీర్, రమేష్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

నడకదారి కబ్జాకు యత్నం - బస్తీవాసుల ఆందోళన

అడ్డగుట్ట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): బస్తీలో నడకదారి కబ్జా చేసేందుకు ప్రయత్నించిన ఓ మహిళపై బస్తీవాసులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఉద్రిక్తగా మారింది. అడ్డగుట్ట ఆజాద్‌చంద్రశేఖర్‌నగర్ బస్తీకి చెందిన భారతమ్మ అనే మహిళ బస్తీలో ఉన్న నడకదారి మూసివేసి గుంత తవ్వి ప్రహరీగోడ నిర్మాణం కోసం కబ్జా చేసేందుకు ప్రయత్నించడంతో విషయం తెలుసుకున్న బస్తీ మహిళలు, బస్తీవాసులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. బస్తీవాసులు నడిచే దారిని ఎలా కబ్జా చేసి ఆమె ఇంటికి ప్రహరీగోడ నిర్మించుకుంటుందని బస్తీవాసి నర్సింహ ప్రశ్నించారు. అభ్యంతరం వ్యక్తం చేస్తే తమపైనే అసభ్యకరంగా వ్యవరించడంతో వెంటనే మారేడుపల్లి తహసీల్దార్ పద్మసుందరికి సమాచారం ఇచ్చామని ఆయన చెప్పారు. వెంటనే సమాచారం అందుకున్న తహసీల్దార్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. నువ్వెవరు, ఎందుకు వచ్చావు, నేనంటే ఏమనుకున్నావు అని తహసీల్దార్‌పై దుర్భాషలాడటంతో, ప్రభుత్వ స్థలంలో ప్రజలు నడిచే దారిని కబ్జా చేస్తావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన తహసీల్దార్ వెంటనే తుకారాంగేట్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. మరోసారి ఇలాంటి చర్యలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



మాట్లాడుతున్న రాచకొండ సీపీ తరుణ్ జోషి

సెలబ్రటీ క్రికెట్ లీగ్‌కు కట్టుదిట్టమైన భద్రత

- రాచకొండ సీపీ తరుణ్ జోషి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): రాజీవ్‌గాంధీ ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మార్చి 1 నుంచి మూడు రోజులపాటు జరగనున్న సెలబ్రిటీ క్రికెట్ లీగ్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాచకొండ సీపీ తరుణ్ జోషి తెలిపారు. ఫిబ్రవరి 17న ప్రారంభమైన పదో ఎడిషన్ సెలబ్రెటీ క్రికెట్ లీగ్-2024 పోటీల్లో భాగంగా మార్చి 1 నుంచి 3 వరకు టి-20 మ్యాచ్‌లు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీపీ మాట్లాడుతూ ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వివిధ భాషల సినీతారలు పాల్గొనే క్రికెట్ మ్యాచ్‌లకు భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుందని, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. టికెట్ల పంపిణీ సక్రమంగా జరిగేలా చూడాలని, సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కూల్‌డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, భద్రతను పర్యవేక్షించాలన్నారు. పార్కింగ్ ఏర్పాట్ల విషయంలో గందరగోళం లేకుండా చూడాలన్నారు. సమావేశంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ, డీసీపీ(ఎస్‌బీ)కరుణాకర్, డీసీపీ(క్రైమ్స్) అరవింద్‌బాబు, ఎస్‌బీ ఏసీపీ శ్రీధర్‌రెడ్డి, మల్కాజిగిరి ఏసీపీ పురుషోత్తంరెడ్డి, కుషాయిగూడ ఏసీపీ నరేష్‌రెడ్డి, ఏసీపీ నరేందర్‌గౌడ్, సెలబ్రిటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణువర్ధన్ ఇందూరి, అధికారులు పాల్గొన్నారు.